విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, జూలై 2023

విలేకర్లకు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : మీడియా ప్రతినిధులు,పత్రిక విలేకరులపై దుర్భాషల తో అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యుడు కాపు రామ చంద్రారెడ్డి బేషరతుగా క్షమపణ చెప్పాలని ఏపీయూడబ్ల్యూజే మాండ్ చేసింది. యూనియన్ జిల్లా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులు శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావును కలిసి ఎమ్మెల్యే తీరుపై ఫిర్యాదు చేశారు. విప్ కాపు విలేఖరులను లక్ష్యంగా చేసుకొని కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ నెల 26న రాయదుర్గం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడిన వీడియోను ఎస్పికి చూపారు. బొమ్మనహాళ్ ఆంధ్రజ్యోతి విలేఖరి మహేష్, టీవీ5 రిపోర్టర్ గురురాఘవేంద్ర లపై పోలీస్ స్టేషన్ లో ఆయన అనుచరుల ద్వారా తప్పుడు ఫిర్యాదులు చేయించారన్నారు. మహా న్యూస్ రిపోర్టర్ ఆనంద్ భార్య కనేకల్ మండలంలోని బ్రహ్మసముద్రంలో టీచరుగా పనిచేస్తున్న శారదా పద్మావతి పై అనవసర మైన ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేయించారన్నారు. బొమ్మనహాల్ ఈనాడు విలేఖరి వెంకటేశులపై ఇంటి వద్ద కబ్జా చేశారని ఎమ్మెల్యే అనుచరులతో అధికారులకు ఫిర్యాదులు చేయించారన్నారు. కొంతకాలంగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి విలేకరుల ను టార్గెట్ చేసి బెదిరిస్తున్నారని వారితో పాటు కుటుంబ సభ్యులు,యాజమాన్యాలను సైతం దూషిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి తీరును ఏపీయూడబ్ల్యూజే తీవ్రంగా ఖండిస్తోందని యూనియన్ నేతలు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో పాత్రికేయులకు ఆయనతో పాటు ఆయన అనుచరుల నుంచి ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ పనిచేసే రిపోర్టర్లకు భవిష్యత్తులో ఏదైనా అపాయం జరిగితే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.దురుద్దేశంతో విలేకరులపై చేసిన తప్పుడు ఫిర్యాదులను పూర్తిస్థాయిలో విచారించి అక్రమ కేసులు బనాయించ కుండా చర్యలు తీసుకోవడం తో పాటు ప్రభుత్వ విప్ గా ఉంటూ రిపోర్టర్లను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న కాపు రామచంద్రారెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యునియన్ సభ్యులు ప్రభాకర్ నాయుడు, కో కన్వీనర్ షేక్ మహమ్మద్ ఆయుఫ్, కమిటీ సభ్యులు చౌడప్ప, పూలశెట్టి చలపతి, పట్టుపోగుల రామాంజినేయులు, ఆంధ్ర జ్యోతి భ్యూరో రామకృష్ణుడు, ఈనాడు, ఈటీవీ ప్రతినిధులు అంజప్ప, లక్ష్మీ ప్రసాద్, టివి5 స్టాఫర్ చంద్రశేఖర్, ఏబీఎన్ స్టాఫర్ సురేష్ ,మల్లేష్, భీమిరెడ్డి, రాజ హోన్నూర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆరు వందల కోట్ల బీమాను ప్రకటించాలి

విశాలాంధ్రబ్యూరో - అనంత పురం : 2022లో ఈక్రాప్, వీకేవైసీ నమోదు చేసి నష్టపోయిన ప్రతి పంటకు భీమా ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో ఆ సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్‌తో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లా డారు. పంటలు పూర్తిగా నష్టపోయి ఆర్థికంగా చితికి పోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం 211.80 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపు కున్నారని మండిపడ్డారు. పత్తి, వేరుశనగ, కంది, మామిడి, దానిమ్మ, పప్పు శనగ, టమోటా, వరి మొదలగు పంటలకు సైతం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు రామకృష్ణ రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు బండి రామకృష్ణ, కౌన్సిల్ సభ్యుడు మధు యాదవ్, నాయకులు బండి వెంకటరాముడు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దులో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని భోజన సమయంలో తనిఖీ చేసి, విద్యార్థులతో పాటు విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి, జడ్పిటిసి హనుమంతు పరిశీలించారు. భోజన సిబ్బందికి మరియు ఉపాధ్యాయులకు మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థుల కు భోజనం అందించడంతో పాటు నాణ్యంగా, రుచికరంగా తప్ప కుండా అందించాలని వారికి తెలియజేయడం జరిగింది. ప్రజాప్రతి నిధుల తో పాటు ఎంఈఓ మల్లికార్జున, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గిరి బాబు, విడపనకల్ వైకాపా నాయకులు కరణం భీమిరెడ్డి, దేశాయి సిద్ధార్థ, హెడ్మాస్టర్ సురేష్ బాబు, కో ఆప్షన్ మెంబర్ లతీఫ్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో జెడ్పిటిసి నిధులతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం పనులు శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు పరిశీలించారు.స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సిసి రోడ్డు పనులు యొక్క నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. జెడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు .పట్టణంలో రూ.25లక్షల జెడ్పిటిసి నిధులతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సహకారంతొ 7కోట్ల రూపాయలతో అనేక సిసి రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. వైఎస్ ఆర్సిపి పార్టీ నాయకులు ఏసి ఎర్రిస్వామి, తేజ నాథ్,అశోక్ కుమార్, అంజి,ఉలిగప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువరైతు బలవన్మరణం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లికి చెందిన రైతు మల్లికార్జున గౌడ్ (45)అప్పుల బాధ తాళలేక గురువారం రాత్రి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తన కున్న 18 ఎకరాల వ్యవసాయ పొలంలో వరస నష్టాలు రావడంతో చేసేది లేక ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడు. పైగా పిల్లల చదువుల కోసం పొరుగున ఉన్న కర్ణాటకలోని బళ్లారికి వెళ్లి అక్కడ కూడా అప్పు లు పాలయ్యాడు.. సుమారు 15లక్షల వరకు రుణాలు చేసుకుని వాటిని తీర్చే మార్గం లేక సొంత ఊరికి వచ్చి తన పొలంలో మోనోక్రోటోపాస్ (పురుగుల మందు) సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. విషయం గ్రహించిన కుటుంబ సభ్యులు మల్లికార్జున గౌడ్‌ను హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రైతు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు . కుటుంబ పెద్ద దిక్కు ఆత్మహత్యకు పాల్పడడంతో భార్య పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు. 18 ఎకరాల పొలం ఉన్న రైతే ఇలా దీనావస్థలో ఉంటే సగటు రైతుల పరిస్థితి ఏంటని ప్రభుత్వం సదరు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. రైతు కుటుంబాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఉన్న హనుమంతరాయ చౌదరి పరామర్శించారు. మల్లికార్జున గౌడ్‌కి నివాళులర్పించారు. బ్రహ్మసముద్రంపోలీసులుకేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ రాయలసీమ స్థాయి శిక్షణ తరగతులు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కర్నూలు జిల్లాలోని మంత్రాలయం పట్టణంలో జూలై 4,5,6 వ తేదీల్లో రాయలసీమ జిల్లాల విద్య వైజ్ఞానిక సైద్ధాంతిక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ తరగతులకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునివ్వడం జరిగింది. దేశంలో రాష్ట్రంలో విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని జరిగింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తిగా విద్యను విద్యా కాసాయికరణ చేయటానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు లోకి తెచ్చింది. దేశంలో ఉన్న మేధావులు విద్యావంతులు విద్యార్థి సంఘాల అందరు కూడా వ్యతిరేకిస్తున్నారు. నూతన జాతీయ విద్యా విధానం వలన గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు పేద మధ్య పడుగు బలహీన అనుగరిన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ విద్య దూరమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే కార్పొరేటీకర్లకు కు అనుకూలంగా అనేక జీవోలు బిజెపి ప్రభుత్వం అమలు చేసింది. యూనివర్సిటీలో ఉద్యోగల భర్తీ, ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసే యూనివర్సిటీలకు నిధులు విడుదల చేయకపోవడం. అనంతపురంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీకు నిధులు కేటాయించకపోవడం. చదువుకున్న విద్యార్థులకు ఎక్కడ ఉపాధి కల్పించకపోవడం. అదేవిధంగా రాష్ట్రంలో పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది. పాదయాత్ర సమయంలో ప్రతి పక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంత మందికి అమ్మబడి ఇస్తామని ఆరోజు హామీ ఇచ్చి తీర అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికి ఒకరికే అమ్మబడి, రకరకాల నిబంధనలు పెట్టడం. పూర్తిగా విద్యార్థుల కు ప్రభుత్వ విద్యను దూరం చేయడమే. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీ ఊసే లేదు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాడు నేడు పేర్లతో ఒకవైపు దోపిడీ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టకుపోవడం. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువు కున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించకపోవడం. హాస్టల్లో చదువు కున్న విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచకపోవడం. ఖాళీగా ఉన్న వార్డెన్ కు అటెండర్ కామాటి వంటి పోస్టులు భర్తీ చేయకపోవడం. హాస్టల్లోకు సొంత భవనాలు నిర్మించకపోవడం. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం. వంటి వాటిపై భవిష్యత్తులో ఉద్యమ కార్య చరణ, చదువుకునే వయసు నుండి తమ హక్కుల కోసం పోరాడడం వంటి విషయాలు ఈ తరగతుల్లో చర్చించుకొని భవిష్యత్తు కార్యచరణకు సంసిద్ధమయదంగా ఈ శిక్షణా తరగతులు రూపకల్పన ఉంటుందని తెలియజేశారు. కావున పెద్ద ఎత్తున శిక్షణ తరగతులు హాజరై శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అందరికీ పిలుపునివ్వడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షుడు వేణుగోపాల్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్, పట్టణ సహాయ కార్యదర్శి అఖిల్, చిన్ని,షేక్షావలి గాయత్రి మనిషా మల్లేశ్వరి రాధిక భానుమతి తదితరులు పాల్గొన్నారు.

సంస్కరణ దిశగా బోధన సిబ్బంది బదిలీలు

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయంలో సంస్కరణ దిశగా బోధన సిబ్బంది బదిలీలు చేస్తూ ఒప్పుకుల పతి ఆచార్య జింక రంగ జనార్ధన్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ శుక్రవారం ఉత్తర్వులు జారిచేశారు. బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి. ఆచార్య యస్. వి. సత్య నారాయణ (ప్రస్తుతం కలికిరి కళాశాల ప్రిన్సిపాల్) జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారు.యం. వెంకటేశ్వర రావు (ప్రస్తుతం కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు) కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా. ఎ. సురేష్ బాబు, (ప్రస్తుతం సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ ఇంచార్జ్ డైరెక్టర్) ను డైరెక్టర్ అఫ్ అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ గా, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి (ప్రస్తు తం అడ్మిషన్ డైరెక్టర్) ని ఆర్‌డి (రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్) డైరెక్టర్ గా ఆచార్య పి.సుజాత (ప్రస్తుతం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సి పాల్) ని (ప్యారన్అఫైర్స్, అల్యూమిని మ్యాటర్స్) డైరెక్టర్ , ఆచార్య ఆర్. కిరణ్మయి (ప్రస్తుతం ఎఫ్ ఏ డైరెక్టర్) ని అడ్మిషన్స్ డైరెక్టర్ ,ఆచార్య సి.శోభా బిందు (ప్రస్తుతం అర్ %డ% డి డైరెక్టర్)ని సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ డైరెక్టర్ ,ఆచార్య వి.బి. చిత్ర (ప్రస్తుతం ఇంగ్లీష్ ఆచార్యులు) ని ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ డైరెక్టర్, ఆచార్య ఆర్. భువన విజయ (ప్రస్తుతం ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ డైరెక్టర్)ని జేఎన్టీయూ ఎస్ ఈ ఏ సైన్సు అండ్ హ్యుమానిటీస్ విభాగధిపతిగా, ఆచార్య యం. నసీరా (కలికిరి సిఎస్సి విభాగం ఆచార్యులు) కలికిరి ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఆచార్య ఇ. అరుణ కాంతి (ప్రస్తుతం అనంతపురం సివిల్ విభాగం ఆచార్యులు) అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా, డా యస్. చంద్ర మోహన్ రెడ్డి (ప్రస్తుతం అనంతపురం ఈసీ ఈ విభాగం ఆచార్యులు) విభాగ్యపతి ,డా. యం. రామశేఖర రెడ్డి (ప్రస్తుతం అడిషినల్ కంట్రోలర్ ఎక్సామినేషన్ బ్రాంచ్) ఈ ఈ ఈ విభాగ అధిపతి, డా. కె. జితేంద్ర గౌడ్ (ప్రస్తుతం అడిషినల్ కంట్రోలర్ ఎక్సామినేషన్ బ్రాంచ్) కలికిరి కలశాల ఈ ఈ ఈ బి. అజిత (ప్రస్తుతం అనంతపురం సివిల్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్) అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగ అధిపతి,డా జె. శ్రీనివాసులు (ప్రస్తుతం అనంతపురం ఈ ఈ ఈ విభాగం ఆచార్యులు) ఎక్సామినేషన్ బ్రాంచ్ అడిషినల్ కంట్రోలర్ , జి. మురళి (ప్రస్తుతం సిఎస్సి విభాగం పులివెందుల కళాశాల ఆచార్యులు)పులివెందుల విభాగ అధిపతి,యస్. జస్వికా సరిత (ప్రస్తుతం పులివెందుల కళాశాల ని అనంత పురం జేఎన్టీయూ, ఎక్సామినేషన్ బ్రాంచ్ అడిషినల్ కంట్రోలర్ , ఆర్. భవాని (ప్రస్తుతం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్) పులివెందుల కు డిప్యుటేషన్ మీద బదిలీ చేయడం జరిగినది. యస్. శ్రీధర్ (ప్రస్తుతం ఎక్సామినేషన్ బ్రాంచ్ అడిషినల్ కంట్రోలర్) కలికిరి ఇంజినీరింగ్ కళాశాలకు డిప్యుటేషన్ మీద బదిలీ, ఆచార్య యన్. విశాలి (ప్రస్తుతం అనంత పురం కళాశాల ఈ ఈ ఈ)కలికిరి ఇంజినీరింగ్ కళాశాలకు డిప్యుటేషన్, డి.ఆర్. శ్రీనివాసన్ (ప్రస్తుతం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆచార్యులు, కలికిరి ఇంజినీరింగ్ కళాశాలకు డిప్యుటేషన్ , కె. అపర్ణ (ప్రస్తుతం కలికిరి ఈ ఈ ఈ విభాగం ఆచార్యులు) కలికిరి ఇంజినీరింగ్ కళాశాల విభాగ అధిపతిగా నియమించడం జరిగింది.

కొత్త కాలనీకి నీటి సౌకర్యం

విశాలాంధ్ర-కణేకల్లు:మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయితీ యెర్రగుంట గ్రామంలో వైఎస్సార్ జగనన్న కాలనీలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు, కార్యక్రమంలో బాగంగా 108 ఇళ్ళు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ కాలనీకి నీటి,విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గృహలబ్ది దారులు అందరు వైస్ ఎంపీపీ రాధా కేశవరెడ్డి, సర్పంచ్ వన్నూరమ్మ అడుగగా వెంటనే

స్పందించిన కేశవరెడ్డి, ఆ కాలనీలో బోర్ వేయించి, నీటి సౌకర్యం కల్పించారు.అడిగిన వెంటనే స్పందిం చిన రాష్ట్ర మంత్రి, విద్యుత్ శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి గ్రామ ప్రజలు,వైసీపీ నాయకులు కేశవరెడ్డి, వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ భీమిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి ,వైసీపీ నాయకులు,కార్యకర్తలు, హనుమంతు,వార్డు మెంబర్లు, కృతజ్ఞ తలు, ఆనందాన్ని తెలిపారు.

రాష్ట్రస్థాయి భజన పోటీలు

విశాలాంధ్ర-బెలుగుప్ప : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి మహోత్స వాల సందర్భంగా జూలై మూడో తేదీ రాష్ట్రస్థాయి భజన పోటీలు కార్యక్రమాలు నిర్వహస్తామని గ్రామ ప్రజలు తెలిపారు. రాష్ట్రస్థాయి భజన పోటీల్లో పాల్గొనడానికి నిబంధనలు ప్రతి గ్రామ భజన బృందం నకు ఆధార్ కార్డు లు తప్పనిసరిగా ఉండవలెనని అదే గ్రామంలో వారు హార్మోనిస్టు తపలిస్టుతో పాటలు పాడవచ్చని, ప్రతి బృందంలో 8 నుండి 12మంది సభ్యు లుగా ఉండవచ్చు, ప్రతి భజన బృందం వారు షిరిడి సాయి బాబా పాటలు పాడవలెను, ప్రవేశ రుసుం రూ.200, ఒకే భజన బృందంలో పురుషులు మహిళలు పాల్గొనవచ్చును. ఒక భజన బృందంలో పాల్గొన్నవారు మరో బృందంలో పాల్గొనరాదు. తుది నిర్ణయం న్యాయ నిర్ణతలదే ఎటువంటి వాదోపవాదాలు చేయరాదు. మొదటి బహుమతి నుంచి 15 బహుమతులు ఉంటాయని వరుసుగా రూ.20000, 18000, 16000, 14000, 12000, 10000, 9000,8000, 7000, 6000 ,5000 ,4000, 3000 ,2000,1116లు ఉంటాయని ఉత్తమ బహుమతులు హార్మోనిస్టుకు 1000రూ, తపలిస్టు1000రూ, గాయకులకు 1000రూ అందించబడును వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు 99 08297598, 9908656059, 9440745183 తెలిపారు.

బిటీ ప్రాజెక్ట్ స్పిల్ వేలో పడి ఇద్దరు మృతి

విశాలాంధ్ర - రాయదుర్గం : గుమ్మగట్ట మండలంలోని భైరవాని తిప్ప ప్రాజెక్టు రిజర్వాయర్ స్పిల్ వేలో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. రాయదుర్గం పట్టణానికి చెందిన యువకులతో పాటు బళ్లారికి చెందిన ఆరుగురు యువకులు బక్రీద్ పండుగ అనంతరం బాసి ఈద్ విందు భోజనం కోసం బిటి ప్రాజెక్టు వెళ్లారు. అక్కడ విందు భోజనం అనంతరం రిజర్వాయర్ కింద ఉన్న స్పిల్‌వే గుంతలో నీటిలో దిగారు. ఇద్దరు నీట మునిగారు మృతి చెందారు. వీరు రాయదుర్గం పట్టణం వడ్ల కుంట ప్రాంతానికి చెందిన మహమ్మద్ (25), బళ్లారి నగరానికి చెందిన ముస్తాక్(23)గా గుర్తించారు. వెంటనే గుమ్మగట్ట పోలీసులకు సమాచారం అందించారు. వెతగ్గా ఇద్దరి శవాలు లభ్యమయ్యాయి. నీట గాలించిన అనంతరం ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. విందు భోజనం విహారానికి వెళ్లి మృత్యువాత పడటం పట్ల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయదుర్గానికి చెందిన మహమ్మద్ రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమలో బాల్టెక్ కుట్టుపని చేస్తుండగా, బళ్లారికి చెందిన ముస్తాక్ పిండి మర పరిశ్రమను నడిపేవాడు. గుమ్మగట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో సీఎం జగన్ ప్రజలపై పిడిగుద్దులు వేస్తున్నాడని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ట్రూ ఆప్ చార్జీల విద్యుత్ సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ టౌన్ విద్యుత్ కార్యాలయం ఎదుట సీపీఐ,సీపీఎం,సీపీఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు.సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు శ్రీరాములు, రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఎమ్ రాష్ట్ర నాయకుడు ఓబులు,సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్,సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సీపీఐ ఎమ్ ఎల్ ,న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని , సర్దుబాటు చార్జీలు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు కరెంటు చార్జీలు పెంచబోమంటూ ప్రజలకు మాట ఇచ్చి నేడు మడమ తిప్పాడని విమర్శించారు. ఓ వైపు నిత్యావసర వస్తువుల ధరలువిపరీతంగా పెరిగి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురౌతుంటే గోరు చుట్టు మీద రోకలి పోటులా విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో సీఎం జగన్ ప్రజలపై ఆర్థిక దోపిడీకి తెరలేపాడని దుయ్యబట్టారు. నెలవారీ వంద రూపాయలు చెల్లించే సామాన్యుడు 2నుండి 3వందల రూపాయలు చెల్లించే పరిస్థితి దాపురించిందని ఏకరువు పెట్టారు. సీఎం జగన్ తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తన.హయాంలో రైతులకు ఉచిత కరెంటును అందించాలని కేంద్ర ప్రభుత్వంతో పోరాడి సాధించాడని గుర్తు చేశారు. నేడు ఆయన తనయుడు ఎపి సీఎం జగన్ రెడ్డి రైతుల వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసి వారి మెడలకు ఉరి తాళ్ళు బిగించేందుకు సిద్ధమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం జగన్ కాసుల కక్కుర్తి కోసం కేంద్ర ప్రభుత్వానికి సాగిలపడి వారు ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలను ఆమోదిస్తున్నాడని విరుచుకు పడ్డారు. అతి తక్కువ ధరకే కరెంటు అందుబాటులో ఉన్నా అధిక ధరకు కొనుగోలు చేసి 50 వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపుతున్నాడని సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. శిరిడి సాయి కార్పోరేట్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని రైతుల మోటర్లకు మీటర్లు ఏర్పాటు చేసి స్మార్ట్ మీటర్ల పేరుతో సామాన్య రైతులు,ప్రజలను దోపిడీ చేస్తున్నాడని కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం జగన్ రైతుల పాలిట శాపంగా మారారని దుమ్మెత్తి పోశారు.ఆదాని కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని రాజస్థాన్, చండీఘడ్ రాష్ట్రాల్లో 7 వేల నుండి 9 వేల రూపాయల వరకు ఉన్న స్మార్ట్ మీటరును 37 వేల రూపాయలకు కొనుగోలు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాడని తూర్పారబట్టారు. ఇప్పటికే 2021,22,23 ఆర్థిక సంవత్సరానికి 9574 కోట్ల రూపాయలు అప్పు చేశాడని ఆక్రమంలోనే 2022,23,24 సంవత్సరానికి 7 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకోడానికి స్మార్ట్ మీటర్లను ఆమోదిస్తున్నాడని ఏకరువు పెట్టారు.స్మార్ట్ మీటర్లను ఏపి ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని సీఎం జగన్ ఆప్రయత్నం మానుకోవాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్ బటన్ నొక్కి స్మార్ట్ మీటర్లను ప్రారంభించే క్రమంలోనే రాష్ట్ర ప్రజలు ఎన్నికల సమయంలో జగన్‌కు వ్యతిరేకంగా బటన్ నొక్కి ఇంటికి సాగనంపేందుకు సిద్ధమౌతున్నారని హెచ్చరించారు. సీపీఐ ఎమ్ ఎల్ జిల్లా నాయకుడు చంద్ర శేఖర్, ఎఐఎఫ్టియు జిల్లా నాయకుడు సుధాకర్, ఎస్యుసిఐ నాయకుడు తబ్రేజ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య,రమణ, రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి అల్లిపీర, నాయకులు ఎల్లుట్ల నారయణ స్వామి, సుందర్ రాజు, గాదిలింగ, ఈశ్వరయ్య,చాంద్ బాష, రజాక్, ప్రసాద్, కృష్ణుడు, శ్రీనివాసులు, మునాఫ్, జయలక్ష్మి, జానకి,రవి,సీపీఎం నాయకులు నాయుడు వెంకట రమణ, గోపాల్, వలి, ప్రకాష్,పట్టణ పేదల సంఘం అధ్యక్షుడు వీర నారప్ప ,వామపక్ష పార్టీల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతకల్లు : వామపక్ష పార్టీల (సిపిఐ,సిపిఎం,సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ) ఆధ్వర్యంలో శుక్రవారం గుంతకల్ ఆలూరు పోవు రోడ్డు దగ్గర ఉన్న కరెంట్ సబ్ స్టేషన కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం అదికారి ఏడి కి వినతి పత్రం సమర్పించారు.ఈ నిరసనలో ముఖ్యఅథితులు,సీపీఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్ , రూరల్ కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఎం పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు,బి.శ్రీనివాసులు, రైతు సంఘం మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ...ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో నాలుగేళ్లలో ఏడుసార్లు కరెంటు బిల్లులు పెంచిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అని విమర్శించారు. నాయకులు మల్లయ్య, గురు స్వామి, కొటాల సూరి, ములకలపెంట, గ్రామ రైతులు దోసులోడికి భాస్కర్, ఆనంద్, ఎస్ఎఫ్ఐ రమేష్, డివైఎఫ్ నాగరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, జూలై 2023

సమస్యలను ప్రతి కౌన్సిలర్ పరిష్కరించే విధంగా కృషి చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రజా సమస్యలను ప్రతి వార్డ్ కౌన్సిలర్ పరిష్కరించే విధంగా కృషి చేయాలని, ఇందుకు తన వంతుగా పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయములోని కౌన్సిల్ సమావేశమును నిర్వహించారు. తదుపరి అజెండాలోని 45 అంశాలు టేబుల్ అజెండాలోని 26 అంశాలను చదివి వినిపించారు. అనంతరం ఈ అంశాల మీద కౌన్సిలర్లు అందరూ కూడా తమ తీర్మానాన్ని ఆమోదించారు. తదుపరి కౌన్సిలర్లు బ్రహ్మయ్య ఆచారి, మేదాపురం వెంకటేష్, మాసపల్లి సాయికుమార్ తదితరులు మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని వాటిల్లో ముళ్ళకంపలు అధికమయ్యాయని వాటిని వెంటనే తొలగించాలని తెలిపారు. అదేవిధంగా పట్టణములో అతి ముఖ్యమైన పనులకు జెసిబి యంత్రాన్ని బాడుగకు తీసుకోవడం సరికాదని, దీనివల్ల లక్షల్లో ప్రజాధనం వృధా అవుతుందని, మున్సిపాలిటీకి సొంతంగా జెసిబిను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఇప్పటికే ఇల్లు లేని వారికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఇందులో ఇంటి నిర్మాణంలో చాలామందికి బిల్లులు పడటం లేదని, వెంటనే బిల్లులు తెప్పించితే పూర్తి నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. తదుపరి అన్ని వార్డులలో కూడా వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ ప్రస్తుతం 500 ట్యూబ్ లైట్లు వచ్చాయని, వాటిని వెంటనే వార్డ్ వారిగా పంపిణీ చేస్తామని తెలిపారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి సమస్యను త్వరితగతంగా పరిష్కరిస్తారని వారు హామీ ఇచ్చారు. మునిసిపల్ అధికారులు కూడా వార్డు కౌన్సిలర్ల యొక్క సమస్యలను పరిష్కరించే దిశలో పాటుపడాలని తెలిపారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ను వాలంటీర్లు ఇంటింటా వెళ్లి సమస్యలను తెలుసుకుంటారని, ఈ సమస్యలను పరిష్కరించుటలో ప్రతి వార్డు కౌన్సిలర్లు తమ సహాయ సహకారాలను అందిస్తూ, పరిష్కరించితే తప్పక విజయం చేకూరుతుందని, తద్వారా ఎమ్మెల్యే కేతిరెడ్డికి, ధర్మారం మున్సిపాలిటీకి మంచి గుర్తింపు లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మేనేజర్ ఆనంద్ కుమార్, మున్సిపల్ ఈ ఈ, డి ఈ, ఏఈలు, శాంట్రీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు.. భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, మాసపల్లి సాయికుమార్, కో ఆప్షన్ నెంబర్ భూశెట్టి రామకృష్ణ, పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు10 వేలు సాగు సాయం ఇవ్వాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో గాంధీ సర్కిల్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆటో జాత నిర్వహించారు. ఆటో జాత సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, దశల వారి ఉద్యమానికి రైతు సంఘం సిద్ధంగా ఉన్నదని, ప్రతి రైతుకు ఎకరాకు పదివేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మన దేశంలో రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని, రైతుల ఉత్పత్తులకు కనీసం మద్దతు ధరలుకి కూడా అమ్ముకోలేకపోతు న్నారని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వాలు అటకెక్కించారని, ప్రతి సంవత్సరం రైతుల ఖర్చులు పెరుగుతున్ననూ, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రైతులు వ్యవసాయానికి దూరమవుతున్నారని, చేసేదేమీ లేక చిన్న సన్న కారు రైతులు, కౌలు రైతులు, అత్యధిక రుణ భారంతో మోయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు ఎరువులు, పురుగు మందులు 90% సబ్సిడీతో అందించాలని, వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపసంహరించుకొని, ఉచిత విద్యుత్తును కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి.రమణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, రైతు జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, సీపీఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కోకన్వీనర్ వెంకటేషప్ప, ఫక్రుద్దీన్, శ్రీరాములు, రామాంజినప్ప, రాధమ్మ అంజి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : ఈ ఏడాది సాగుకు సన్నద్ధమవుతున్న రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని ఎకరానికి 10వేల సాగు సాయం చేయాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జేవి రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం లేపాక్షి లోనే అంబేద్కర్ విగ్రహం ముందు రైతులతో కలిసి పక్క రాష్ట్రమైన తెలంగాణలో రైతులు కందిస్తున్న సాయాన్ని ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమానికి సన్నద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి, చిలమత్తూరు సిపిఐ కార్యదర్శి బాలచంద్ర, రైతులు కొండన్న నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు రూరల్ : మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ నందు బహిరంగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, దశల వారి ఉద్యమానికి తెర లేపారు. ప్రతి రైతుకు ఎకరాకు రూ పదివేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగు మందులు, ఉపకరణాలను 90% సబ్సిడీతో అందించాలి, వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలని ఆలోచనను ఉపసంహరించుకొని ఉచిత విద్యుత్తును కొనసాగించాలి, సీపీఐ మండల కార్యదర్శి జయచంద్రారెడ్డి, బాలచంద్ర, నాయకులు నాగిరెడ్డి నారాయణ, గణేష్ ,శిరీష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విలువైన రికార్డులు మాయ.

విశాలాంధ్ర-చిలమత్తూరు : తహసీల్దార్ కార్యాలయం నిత్యం రియల్ ఎస్టేట్ వ్యాపారుల తో నిండిపోయి ఉంటుంది ... రెవెన్యూ కార్యాల యంలోని పలువురు అధికారులూ రియల్టర్ల సేవలో తరిస్తున్నారు... భద్రంగా ఉండాల్సిన రికార్డు రూము ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళడం ఆందోళన కలిగించే అంశం గా మారింది... రికార్డుల రూములో ఇప్పటికే ఫైళ్లు మాయం అయిన విషయం తెలిసిందే. ఇది ఇంటి దొంగల పనే అని గత తహశీల్దార్ రంగనాయకులు రికార్డు రూము యాక్సెస్ తన పరిధిలో ఉంచుకనేవారు.. అంతే కాకుండా రికార్డ్ అసిస్టెంట్ పై కూడా బదిలీ వేటు పడింది... కొన్నాళ్ళు బాగానే ఉన్నా మళ్లీ పరిస్థితి మొదటికి రావడం కలకలం సృష్టిస్తోంది... రికార్డు రూములో ఎవరెవరో ప్రవేశించడం, రికార్డులు వెతుక్కోవడం వంటివి చేస్తూ, కావాల్సిన పత్రాలను తీసుకెళ్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. శుక్రవారం రికార్డ్ రూంలో తహసీల్దార్ వుండగానే ఓవిఆర్ఓ సమక్షంలో ప్రైవేటు వ్యక్తి హల్చల్ చేయడంపై విమర్శలు వినపడుతున్నాయి ... ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా ఉండటం మూలానే ఇలాంటివి జరుగుతున్నాయి అంటూ ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి...ఈ విషయం పై ఇప్పటికైనా ఉన్నతాధికారులు కమిటీ వేసి ఏ ఏ రికార్డులు మాయం అయ్యాయో తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మహిళపై అత్యాచార కేసులో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-లేపాక్షి : మండల పరిధిలోని బిసలమానేలి గ్రామంలో ఓ మహిళపై అత్యాచారం చేశారనే ఫిర్యాదు అందడంతో వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ మునీర్అహమ్మద్ తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. ఈనెల 28వ తేది రాత్రి 10 గంటల సమయంలో గ్రామానికి చెందిన మహిళ తన ఇంటి మీద పడుకున్నారని తెలిపారు. తన తల్లి, పిల్లలు ఇంటిలో పడుకున్నట్టు పేర్కొన్నారు. ఇదే అదునుగా బావించిన బిసలమానేపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణప్ప కుమారుడు నగేష్(34) అనే వ్యక్తి మహిళ నిద్రిస్తున్న సమయంలో ఇంటికి వెళ్లిఆమెపై అత్యా చారం ఒడిగట్టాడని ఫిర్యాదు చేసిందన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని అతనిని అదుపు లోకి తీసుకున్నామని తెలిపారు. శుక్రవారం ఉదయం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరుచగా కోర్టు వారు రిమాండుకు ఆదేశించారని ఎస్ఐ పేర్కొన్నారు.

వైద్యుల సేవలు అనన్యమైనవి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు ఐదు సంవత్సరాల వరకు వైద్యులుగా పట్టణ ప్రజలకు సేవలు అందించడం అనన్యమైనదని ప్రభుత్వ ఆసుపత్రి ఎఫ్ఎసి. సూపరింటెంట్ డాక్టర్ నజీర్ పేర్కొన్నారు. తదుపరి వారు మాట్లాడుతూ దాదాపు 3-5సంవత్సరాల వరకు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి లో సేవలు అందించడం, మంచి గుర్తింపు తెచ్చుకోవడం సంతోషదాయకమన్నారు. వైద్యులు జయప్రకాశ్ రెడ్డి, ఉమాదేవి, సాధారణ బదిలీ పై కృష్ణాజిల్లా నందిగామకు, డాక్టర్ మాధవి చెన్నై కొత్తపల్లి కు, డాక్టర్ ఇందురేఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి పదోన్నతి పై బదిలీ కావడం జరిగిందన్నారు.శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి సమావేశపు కార్యాలయంలో బదిలీపై వెళ్లిన వీరందరికీ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వైద్యుడు తన సేవలను సేవాభావంతో రోగులకు అంకితం చేసినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్లిన వైద్యులను ఇంచార్జ్ సూపరింటెంట్ డాక్టర్ నజీర్‌తో పాటు, సివిల్ సర్జన్ డాక్టర్ పద్మలత, వైద్యులు సురేఖ, నివేదిత, వైష్ణవి, కిరణ్, బాలాజీ, ఏం.ఉదయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెంట్ రమాదేవి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఘనంగా శాల్వాలతో సత్కరించారు.

పంటల బీమా విడుదల

విశాలాంధ్ర-బత్తలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం మండలానికి పంటల బీమా విడుదల చేసింది. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల తో మాట్లాడుతూ 2022 ఖరీఫ్ పంటల బీమా వివరాలు. మండల వ్యాప్తంగా వివిధ రకాల పంటలకు 8860.51 ఎకరాలకు రూ. 7,57,25,654 కోట్లు రూపాయలు పరిహారంగా నిర్ణయించారు. బత్తాయి పంటకు ఎకరాకు రూ. 11,570, మొక్కజొన్నకు ఎకరాకు రూ. 4758, ముస్టూరు రెవిన్యూ గ్రామానికి కంది పంటకు ఎకరాకు రూ.6796 రూపాయలు, మాల్యవంతం రెవిన్యూ గ్రామానికి ఎకరాకు రూ. 4433 రూపాయలు అలాగే బత్తలపల్లి రెవెన్యూ గ్రామానికి ఎకరాకు రూ. 144 రూపాయలు పరిహారంగా నిర్ణయించారు. దీనికి సంబంధించిన రైతుల వివరాలు వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు.

సర్దుబాటు చార్జీల విధానము రద్దు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం : విద్యుత్ విభాగంలో సర్దుబాటు చార్జీల విధానమును వెంటనే రద్దు చేయాలని కోరుతూ, శుక్రవారం స్థానిక కరెంటు ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమాన్ని సీపీఐ, సిపిఎం నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి నామాల నాగార్జున, సిపిఐ కార్యదర్శి రవికుమార్, మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై సర్దుబాటు చార్జీల పేరుతో వేలకోట్ల రూపాయలు భారాలు మోపడం దారుణమన్నారు. విద్యుత్ రంగాన్ని ఆదాని తదితర బడా కార్పెట్ కంపెనీలకు కట్టబెడుతున్నారనీ,.మన రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు వ్యవసాయానికి అందించే విద్యుత్ మొత్తం తయారు చేసే ఒప్పందం ఆదాని చేసుకున్నారనీ, అందులో భాగంగానే తాజాగా స్మార్ట్ మీటర్లు చేసే కంపెనీని ఆదాని ప్రారంభించారని తెలిపారు. తద్వారా విద్యుత్ రంగం మొత్తాన్ని ఆదాని కార్పోరేట్ల గుప్పెట్లో వెళ్ళిపోతుందని, మోడీ ,జగన్ కలిసి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని,రెండు మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్ ను బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలకు కొంటున్నారాని ప్రభుత్వాలపై మండిపడ్డారు.ఇటీవలే నిబంధనలకు విరుద్ధంగా హిందూజ సంస్థకు 1200 కోట్ల రూపాయలు అప్పనంగా చెల్లించారని,రేపో, మాపో సర్దుబాటు చార్జీల పేరుతో మళ్లీ ఈ భారం వేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పంపు చెట్లకు మీటర్లు బిగించి, ఉచిత విద్యుత్ ఎసరు పెట్టబోతున్నారనీ,. 200 యూనిట్లు లోపు వాడే వారందరికీ ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారాని,ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్‌ను క్రమంగా నీరు కార్చడం జరుగుతోందన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టరాదు అని డిమాండ్ చేశారు.ట్రాన్స్కో ఏఈకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు భాష, సిఐటియు నాయకులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ,ఆయుబ్ ఖాన్, నాయకుల ు అన్నం సూరి, బాలాజీ, నాగేంద్ర, షేక్షవాలి, సిపిఐ సహాయ కార్యదర్శి రమణ, చేనేత సీనియర్ నాయకులు భుజంగం, చేనేత నాయకులువెంకటస్వామి,వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ భాస్కర్ పాల్గొన్నారు.

పుట్టపర్తి: పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని సీపీఐ, సీపీఎం పార్టీలు డిమాండ్ చేశారు. శుక్రవారంపెంచిన విద్యుత్ చార్జీలు పార్టీలు అప్రకటిత కరెంట్ కోతలు ఎత్తివేయాలని ట్రూ ఆఫ్ చార్జెస్ పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ సబ్ స్టేషన్ల ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లాకార్యదర్శి. ఎం.వేమయ్య యాదవ్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ అధికారంలో వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని రెండు వందల యూనిట్ల లోపు వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని నమ్మబలికిన జగన్ సర్కార్ నాలుగు ఏండ్లలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి 20వేల కోట్ల రూపా యల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు.విద్యుత్ చార్జీలు ఇబ్బడి ముబ్బి డిగా వస్తున్నాయని ప్రజల వాపోతున్నారు అన్నారు.సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, మహిళసమాఖ్య జిల్లాకార్యదర్శి జయలక్ష్మి, సిపిఐ పట్టనకార్యదర్శి గౌస్, సహాయకార్యదర్శి వెంకటనారా యణ, సిపిఐ నాయకులు బాషా, ఈశ్వరమ్మ, చెన్నమ్మ, లక్ష్మి, లక్మిదేవి, రాజమ్మ,సీఐటీ యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, సిపిఎం నాయకులు బ్యాళ్ల అంజి పాల్గొన్నారు.

తలుపుల : పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలంటూ తహసిల్దార్ శ్రీధర్‌కు నాయకులు వినత పత్రం అందజేశారు. మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సహాయ కార్యదర్శి సిద్దయ్య, ఖాదర్, హుస్సేన్, హుస్సేంపీరా,టిడిపినాయకులు ఎద్దుల రాముడు కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లమాడ: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శుక్రవారం సీపీఐ మండల కార్యదర్శి చంద్ర పార్టీ తరపున నల్లశింగయ్య గారి పల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ సిబ్బంది కి వినతిపత్రం అందజేశారు. సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఒలిపి వెంకటరమణ, రమణ, మహిళా సమైక్య నాయకురాలు ఆదిలక్ష్మి, రమణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి. డి నాగేంద్ర. ఏఐటీయూసీ నాయకులు జానకి, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

కదిరి: విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద సీపీఐ, సిపిఎం నాయకులు చేపట్టిన నిరసన చేపట్టారు.వామపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన కరెంట్ చార్జీలు, అప్రకటిత కరెంట్ కోతలు ఎత్తివేయాలని, ట్రూ ఆఫ్ ఛార్జిల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కదిరప్ప, సహాయ కార్యదర్శులు ఇమ్రాన్, రాజేష్, పట్టణ కార్యదర్శి లియాకత్, సహాయ కార్యదర్శి మనోహర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మధు నాయక్, రైతు సంఘ నాయకులు మధు, అదెప్ప, సిపిఎం నాయకులు సుబ్బిరెడ్డి నరసింహులు జగన్మోహన్ రామ్మోహన్ ముస్తఫా పాల్గొన్నారు.

ముదిగుబ్బ : నేడు ముదిగుబ్బ మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదురుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన నాలుగున్నర ఏళ్ల కాలంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాడని ఆరోపించారు.రైతుల నుంచి స్మార్ట్ మీటర్లు కూడా ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర ఉద్యమాలు చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు.సిపిఐ నాయకులు తిప్పయ్య, గుంజేపల్లి కృష్ణయ్య, మార్కండేయులు, ఆ దెప్ప,వెంకటేష్ నాయక్,మంగళ శీన, శంకర రామకృష్ణ, రాధాకృష్ణ, లింగప్ప, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : ట్రూ అప్ చార్జీలు సర్చార్జీలు అడ్జస్ట్మెంట్ చార్జీల పేరిట ఏడుసార్లు విద్యుత్తు చార్జీలను పెంచి ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజల మెడలకు ఉరితాలు బిగించిందని సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మండల పరిధిలోని కోటూరు గ్రామం వద్ద కల విద్యుత్తు కేంద్రం వద్ద శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప, రై సంఘం కార్యదర్శి ఇక్బాల్, సిపిఎం నాయకులు శివన్న, రమణ, వెంకటరమణ, శ్రీనివాసులు తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు : పెంచిన విద్యుత్ చార్జీలను ప్రతిఘటిస్తూ సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వానికి పట్టలేదని ఇక ప్రభుత్వం పై పోరు తప్పదని ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సుధాకర్, ఏ. రామానుజులు, చంద్ర కుళ్లాయప్ప, బి. రామానుజులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ విద్యుత్ కార్యాలయం ఎదుట శుక్రవారం సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీ రాముల నేతృత్వంలో సీపిఎం పార్టీ నుంచి హరి, మండల కార్యదర్శి రమేష్ పాల్గొని, సీపీఐ శ్రీరాములు మాట్లాడుతూ మన రాష్ట్రంలో 30సంవత్సరాలు పాటు వ్యవసాయానికి అందించే విద్యుత్ మొత్తం తయారు చేసే ఒప్పందం ఆదాని చేసుకున్నారు. సీపీఐ,సీపీఎం, సిఐటియునాయకులు గంగాధర్, నరసింహ, మహేష్ ,బాబు ,ముత్యాలు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : సోమందపల్లి కేంద్రంలోని నల్లగొండరాయ నపల్లి కరెంట్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం పెంచిన విద్యుత్ ట్రూ చార్జీలను తగ్గించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ కరెంటు కోతలు ఆపాలని, రాష్ట్రవ్యాప్తంగా పెంచిన కరెంట్ ట్రూ అప్ చార్జీలు పెంచి ప్రజలపై బారాలను వెయ్యటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సిపిఐ మండల బాధ్యులు బాలస్వామి,సిపిఐ నాయకులు చాంద్ బాషా,అల్లాబా కాష్, రఫీకు,అంకన్న,అంజనమ్మ, ఆంజనేయులు, అమర, గంగరాజు, సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కాసిం, తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఐ నాయకులు శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. సిపిఐ సహాయ కార్యదర్శి సుధాకర్, నాయకులు రత్నా బాయి,రామచంద్ర, రమణ, వెంకటరమణ,రవి పాల్గొన్నారు.

సదరన్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి శుక్రవారం సదరం క్యాంపును నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నజీర్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం సదరం క్యాంపు కార్యక్రమములో ఎముకుల వైద్య నిపుణులు డాక్టర్ యు. పద్మజ రోగులకు పరీక్షలు నిర్వహించారు.. మొత్తం 12 మంది రోగులు హాజరుకాగా చెవి, కంటి, మానసిక రోగం గల ముగ్గురిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన 9 మందికి శరీరంలో గల లోపం యొక్క శాతమును మరో 10 రోజులలో ఆయా సచివాలయాల్లో సదరం సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు. సదరం సర్టిఫికెట్ కావలసినవారు ఆయా సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ లావణ్య పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ టెస్ట్‌కు 25 మంది హాజరు

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆదర్శ పాఠశాలలో 7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్ లకు నిర్వహించిన అడ్మిషన్ టెస్ట్ కు 25 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ చక్రధారి తెలిపారు. వివిధ అంశాలపై ఉదయం 11 గ: నుండి మధ్యాహ్నం 12.30 వరకు విద్యార్థులకు అడ్మిషన్ టెస్ట్ నిర్వహించినట్లు అయన తెలిపారు.కేటగేరి మెరిట్ ఆధారంగా మిగిలిపోయిన సీట్లను భర్తీచేయడం జరుగుతుందన్నారు.

ఆరోగ్య పర్యవేక్షణ నివేదిక ప్రగతిని నమోదు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రభుత్వం ప్రవేశపెట్టిన" ఈ ఆశ యాప్ కు" సంబంధించిన ప్రతి అంశాన్ని ఆశా కార్యకర్తలు పర్యవేక్షణ చేసిన తర్వాత వాటి ప్రగతి వివారాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్లో అప్లోడ్ చేయాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సెల్వి సాల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీవో హెూంలో శుక్రవారం ఆశా కార్యకర్తలకు ఈ ఆశా యాప్ పై అవగాహన తరగతులను నిర్వహించారు. అనంతరం డాక్టర్ సెల్వీ సల్మాన్ మాట్లాడుతూ ఈ యాప్ లో గర్భవతుల నమోదు ప్రసవములు వ్యాధి నిరోధక టీకాలు మొదలగు కార్యక్రమాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. తదుపరి జిల్లా డి ఎల్ ఏ టి ఆఫీసర్ డాక్టర్ తిప్పయ్య నాయక్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి నివారణకై ప్రతి ఒక్క ఆశా కార్యకర్త ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు రోజుకు 25 గృహాలను సందర్శించి, శరీరంపై ఉన్న రాగి రంగు మచ్చలకు స్పర్శ లేని మచ్చలను గుర్తించి, వెంటనే మెడికల్ ఆఫీసర్ లాగిన్ లో ఉంచాలని తెలిపారు. తద్వారా ప్రాథమిక స్థాయిలోనే వారిని గుర్తించి కుష్టి వ్యాధి నివారణ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి, ఎంవో అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, టీబి సూపర్వైజర్ రహమత్ భాష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లైన సాయి నగర్, దుర్గా నగర్, శివానగర్, ఎల్సికేపురం, కొత్తపేట లలోని మెడికల్ ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.